





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 14 మే 2025 పేజీలు 8


మానవత్వానికి మరో రూపం

# రక్తదానం



యువతలో చైతన్యం రావాలి..

సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం...

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్


వివరాలు 2లో


ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు

# ఆద్యుడు ఎన్టీఆర్

- పటమట ఎన్టీఆర్ సర్కిల్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన
- రూ.20 లక్షల వ్యయంతో ఆధునికీకరణ పనులు
- శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె
- ఎన్టీఆర్ విగ్రహం చూస్తేనే స్ఫూర్తి, ప్రేరణ పొందుతాం
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)




వివరాలు 2లో


# రూ.83,500 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ


2




# మాజీ ఎంపీ నాని ఒక ఆర్థిక ఉగ్రవాది

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా

**విజయవాడ మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) బ్యాంకుల్ని మోసం చేయటంలో ఘనుడు. బ్యాంకుల దగ్గర లోన్స్ తీసుకుని వాటిని కట్టకుండా తప్పించుకోవటం ఎలానో తెలిసిన సిద్ధహస్తుడు. ఇటువంటి ఆర్థిక నేరస్థులను దృష్టిలో పెట్టుకుని సుప్రీం కోర్ట్ ఒక మాట చెప్పింది. ఆర్థిక నేరస్థుడు ఉగ్రవాదితో సమానం అని తెలిపింది.. విజయవాడలో ఆర్థిక ఉగ్రవాది మాజీ ఎంపీ కేశినేని నాని అంటూ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా తీవ్రస్థాయిలో


7




ఆర్థిక నేరాలకు పాల్పడటంలో, రుణాలు ఎగ్గొట్టడంలో

# కేశినేని నాని ఘనపాఠి

కేశినేని నాని ఆర్థిక నేరాలపై విచారణ కోరుతూ సిబిఐ కి లేఖ రాసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు


వివరాలు 7లో

# మానవత్వానికి మరో రూపం రక్తదానం



**యువతలో చైతన్యం రావాలి..**

**సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం...**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 13, మేజర్ న్యూస్ :** రక్తదానం మానవత్వానికి మరో రూపమని ప్రాణాపాయి స్థితిలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణాలను కాపాడడం మరో జన్మనివ్వడమేనని, రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సమాజంలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ముందుకు వచ్చేలా యువతను ప్రొత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సూర్యరావు పేట నక్కలరోడ్డులోని శ్రీధర్ కోచింగ్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన మోగా రక్తదానం శిభిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవత్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ అనే ఒక మానవతావాది రక్తంలో ఉండే గ్రూపులను వర్గీకరించి ఉండకపోతే ప్రపంచంలో ఇప్పటికీ రక్తమార్పిడి కారణంగా మరణాలు సంభవించేవన్నారు. రాష్ట్రంలో అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని సుమారు 6 వేల మందికి పైగా తలసీమియా వ్యాధికి గురి కావడం జరిగిందని వీరి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటుందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెల్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. కొత్త యువత కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో పోటీ పరీక్షలకు యువతను సన్నద్దులను చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మోగా రక్తదానం శిభిరాలను ఏర్పాటు చేసిన శ్రీధర్ కోచింగ్ సెంటర్ నిర్వహులను అభినందిస్తున్నానన్నారు. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకమన్నారు. యువతలో మెదోశక్తిని పెంపొందించి వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిల్పాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలను చర్యలు తీసుకుంటుందని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొమ్మూరి శ్రీధర్, సీతారామిరెడ్డి, డా. మధన్ మోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.83,500కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ

**గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రూ. 10,500 కోట్లు అదనం**

**ప్రాధాన్య రంగానికి రూ. 33 వేల కోట్ల రుణ ప్రతిపాదనలు**

**బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషిచేయాలి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 13, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 83,500 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు బ్యాంకులు కృషిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి 2025-26 వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎల్‌డీఎం.. గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంక్ లింకేజీ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితరాలను పీపీటీ ద్వారా వివరించారు. అనంతరం మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ రంగానికి రూ. 13,500 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 17వేల కోట్లు రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ. 33 వేల కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ. 50,500 కోట్ల మేర లక్ష్యాలను రుణ ప్రణాళికలో పొందుపరిచినట్లు వివరించారు. ఇతర ప్రాధాన్య రంగానికి రూ. 2,495 కోట్ల రుణాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. గతేడాది రుణ ప్రణాళిక లక్ష్యాల



సాధనలో బ్యాంకులు మంచి ప్రగతి కనబరిచాయని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ బ్యాంకులు మరింత కీలకంగా వ్యవహరించి, లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. వినియోగదారుణ్ని ఉత్పత్తిదారునిగా మార్చే, పర్యావరణ హిత, ఆర్థిక వృద్ధి చోదక పీఎం సూర్యఘర్ పథకంపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానమంత్రి ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, ఏపీ టిడ్కో తదితర పథకాల ద్వారా చివరిమైలు వరకు లబ్ధిచేకూరేలా బ్యాంకులు మద్దతు అందించాలని సూచించారు. ఏపీ టిడ్కోపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయూతనందించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలు నెరవేరాలంటే బ్యాంకుల మద్దతు చాలా ముఖ్యమని మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**వినూత్న ఆలోచనలతో ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త**
**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

వికసిత్ భారత్ - 2047, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలు నెరవేరాలంటే బ్యాంకుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని.. జిల్లాలో వినూత్న ఆలోచనలతో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త కింద పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ఇందుకు బ్యాంకులు లబ్ధిదారులకు అవసరమైన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో త్వరితగతిన దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఈ ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 855 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేలా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం కృషిచేస్తోందని, ఇందులో బ్యాంకులు కూడా భాగస్వాములై 100 శాతం లక్ష్యాల సాధన దిశగా కృషిచేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా జీవీఏ (స్థూల విలువ జోడింపు)ను పెంచేందుకు పశు సంవర్థక, ఉద్యాన రంగాల్లో మంచి అవకాశాలున్నాయని.. ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామంలోనూ పెద్దఎత్తున ఉద్యాన పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి సృష్టితో పాటు పశు ఉత్పాదకతను పెంచేందుకు, పాడి రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం)ను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

రూ. 30 వేల కోట్లతో నాబార్డ్ రుణ ప్రణాళిక: సమావేశంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) జిల్లా ప్రాధాన్యత రంగానికి సంబంధించి దాదాపు రూ. 30 వేల 48 కోట్లతో పొటన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పీఎల్‌పీ)ను కూడా ఆవిష్కరించారు.

సమావేశంలో డీసీసీ కన్వీనర్, యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఆర్‌బీఐ ఎల్‌డీవో సీహెచ్ నవీన్ కుమార్, నాబార్డు డీడీఎం మిలింద్ చౌసాల్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఆర్‌సేతి డైరెక్టర్ అమరేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, టిడ్కో ఈఈ చిన్నోడు, డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆధ్యుడు ఎన్టీఆర్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమ పథకాలకు ఆధ్యుడు నందమూరి తారక రామారావు అని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ అన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని చూస్తేనే యువతతో పాటు తాము కూడా ఎంతో స్ఫూర్తిని, ప్రేరణను పొందుతామని అన్నారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ ను రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన జరిగింది. విజయ వాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని అన్నారు. నందమూరి తారక రామారావు సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా మకుటం లేని మహారాజుగా వెలుగొందారని అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీని సైతం గడగడ లాడించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చేలా చేశారని అన్నారు.ఎంతో మంది ప్రధాన మంత్రుల నియామకంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతానికి వెళ్లినా ఎన్టీఆర్ విగ్రహం లేని ప్రాంతం లేదని అన్నారు. అలాంటి మహానుభావుడిని మనం అందరం గౌరవించుకోవాలని అన్నారు. 20 సంవత్సరాల క్రితం పటమట ఎన్టీఆర్ సర్కిల్లో నిర్మాణం చేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ సర్కిల్ ను ఆధునికీకరణ చేయాలని స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా ఇప్పుడు రూ.20 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ సర్కిల్ ను పూర్తిస్థాయిలో ఆధునికీకరణ పనులను చేపట్టామన్నారు. విజయవాడ నగరంలో ఒక సుందరమైన ప్రాంతంగా ఎన్టీఆర్ సర్కిల్ ను తీర్చిదిద్దుతామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటేనే ఒక బ్రాండ్ అని అన్నారు. ప్రజా



సంక్షేమ పథకాలకు ఆధ్యుడు ఎన్టీ ఆర్ అని అన్నారు. 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పటమట ఎన్టీఆర్ సర్కిల్ ను ఆధునికికరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆ పనులను ఇప్పుడు ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల మీదగాప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం చూస్తేనే తమకు స్ఫూర్తి, ప్రేరణ కలుగుతాయని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన రెండు రూపాయల కిలో బియ్యం, పక్కా గృహ నిర్మాణం, ఫించను పథకాలను ఇప్పుడు దేశం మొత్తం అమలు చేస్తున్నాయని అన్నారు. అలాంటి మహానుభావుడు విగ్రహాన్ని పటమట ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు చేయడం, ఇప్పుడు ఆధునికీకరణ పనులు ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రా కిషోర్ చెన్నుపాటి గాంధీ, షేక్ ఫిరోజ్, కార్పొరేటర్లు ముమ్మినేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరు సాయిబాబా, పేరిపి ఈశ్వర్, అడపా నాగేంద్ర, సోంగా సంజయ్ వర్మ,శివలక్ష్మి, శిరీష గాంధీ, సూర్య కుమారి పలువురు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యఫ్‌వై25లో రూ. 25,000 మిలియన్ల ఆదాయ మైలురాయిని దాటిన శక్తి పంప్స్

**విజయవాడ, మే 13, మేజర్ న్యూస్ :** శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ (యస్పీఐయల్), మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం, ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్, కంపెనీ పనితీరుపై ఇలా వ్యాఖ్యానించారు, "అన్ని కీలక మెట్రిక్స్‌లలో గణనీయమైన వృద్ధితో గుర్తించబడిన యఫ్ వై25లో అద్భుతమైన ఆర్థిక పనితీరును నివేదించడం మాకు సంతోషంగా ఉంది. మేము మా అత్యధిక ఆదాయం రూ. 25,162 మిలియన్లు అని నివేదించాము, ఇది వార్షికంగా 83.6% పెరిగింది, అయితే పీఏటీ అనూహ్యంగా 188.2% పెరిగి రూ. 4,084 మిలియన్లకు చేరుకుంది. ఈ ఆకట్టుకునే టాప్‌లైన్ వృద్ధి మా దేశీయ, ఎగుమతి వ్యాపారాలలో బలమైన ప్రదర్శనల ద్వారా నడపబడింది, కార్యాచరణ సామర్థ్యాలపై మా అచంచలమైన దృష్టి ద్వారా లాభదాయకత, మార్జిన్‌లు మరింత బలపడ్డాయి. స్వీకరించదగిన రోజులను తగ్గించే మా సామర్థ్యంలో మా ఆర్థిక వివేకం ప్రతిబింబిస్తుంది. యఫ్ వై25 లో గణనీయంగా అధిక ఆదాయాలు ఉన్నప్పటికీ. యఫ్ వై24 లో 178 రోజుల నుండి స్వీకరించదగిన రోజులు 152 రోజులకు తగ్గాయి, రాబోయే సంవత్సరాల్లో ఈ ధోరణి మెరుగుపడుతుందని మేము ఆశాభావంతో ఉన్నాము. ఎగుమతి వ్యాపారం బలమైన పనితీరును ప్రదర్శిస్తూనే ఉంది, యఫ్ వై25 లో 52.7% పెరిగి రూ. 4,368 మిలియన్లకు చేరుకుంది. యూయస్‌ఏ, ఆఫ్రికా, ఆసియా, మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాలలో మా బలమైన స్థానం ఈ వ్యాపారం స్థిరంగా, స్థిరంగా ఉండేలా చేస్తుంది. రూ. 16,546 మిలియన్ల మా ఆరోగ్యకరమైన ఆర్డర్ బుక్, స్థిరమైన ఆర్డర్ ఇన్‌ఫ్లో యఫ్ వై26, అంతకు మించి బలమైన వృద్ధిని సాధించగల మా సామర్థ్యంపై విశ్వాసాన్ని కలిగిస్తాయి. మా ప్రస్తుత ఆర్డర్ బుక్, మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల నుండి కొనసాగుతున్న ఇన్‌ఫ్లోలతో పాటు, మధ్యప్రదేశ్, పంజాబ్ వంటి వివిధ ఇతర రాష్ట్రాలలో ఆర్డర్‌ల కోసం మేము చురుకుగా బిడ్ చేసాము. ఈ రాష్ట్రాల్లో మా బలమైన ఉనికి, మార్కెట్ వాటా గణనీయమైన కొత్త ఆర్డర్‌లను పొందేందుకు మాకు వీలు కల్పిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ముందుకు ఉన్న విస్తారమైన అవకాశాల గురించి మేము చాలా ఆశావాదంగా ఉన్నాము. భారతదేశంలోని సోలార్ పంపుల పరిశ్రమ అనుభవిస్తోంది పీయం కెయూయస్ యుయం, మాగెల్ త్యాలా సౌర్ కృషి పంప్ స్కీమ్ (మహారాష్ట్ర),, ప్రధాన మంత్రి కృషక్ మిత్ర సూర్య యోజన (మధ్యప్రదేశ్) వంటి కార్యక్రమాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పెరుగుతున్న దృష్టి కారణంగా వేగవంతమైన వృద్ధి సాధ్యమైంది. అదనంగా, సోలార్ రూఫ్‌టాప్ రంగం ఒక ఆశాజనక అవకాశాన్ని అందిస్తుంది. పీయం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన వంటి కార్యక్రమాలు వృద్ధి సామర్థ్యాన్ని మరింత పెంచుతాయి. మా వ్యూహాత్మక కార్యక్రమాలు, బలమైన ఆర్డర్ బుక్, కార్యాచరణ శ్రేష్ఠతపై దృష్టి పెట్టడం రాబోయే సంవత్సరాల్లో మా వృద్ధి, విజయాన్ని నడిపిస్తాయి.




# మే 20న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయండి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నాలుగు లేబరు కోడ్లను రద్దు చేయాలనీ, నూతన మార్కెటింగ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని మే 20న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెకు, గ్రామీణ హర్తాల్ కు కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులను కార్మికులు, రైతు సోదరులు జయప్రదం చేయాలని ఐఎఫ్టీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముని శంకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మె, గ్రామీణ బంద్ కు సంబంధించి ఐఎఫ్టీయూ, ఏకెఐయంయస్ రాష్ట్ర సంఘాలు ప్రచురించిన గోడ పత్రికలను మంగళవారం గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ ఎదుట విడుదల చేశారు. ఆ సందర్భంగా అయన మాట్లాడుతూ పాత 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గంపై బిజెపి కేంద్ర పాలకులు దాడి చేస్తున్నారన్నారు.. రాజ్యాంగం కార్మికులకు, రైతులకు కల్పించిన హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నాలుగు లేబరు కోడ్లు, నూతన అగ్రి మార్కెటింగ్ చట్టాలను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న అన్ని వర్గాల కార్మికులు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు రఫీ, గద్దం రాజు, సురేష్ ప్రధాన కార్యదర్శి. కె పోలారి తదితరులు పాల్గొన్నారు.

## పశు పోషకులకు అండగా ప్రభుత్వం

### ఎమ్మెల్యే కుమార్ రాజు




**పామర్రు మే 13 మేజర్ న్యూస్:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశు దాణా ను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పంపిణీ చేశారు. మంగళవారం పామర్రు లోని పశువైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న పశువుల దాణా సంచులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులు ఆర్థికంగా నిలబడేందుకు పలు పథకాలను అందిస్తోందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే గోకులం పథకం కింద షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం వేసవికాలంలో పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండేందుకు నాణ్యమైన పశుదాణాను 50% రాయితీతో అందిస్తున్నట్లు చెప్పారు. ఇవి కాక పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత టీకాలను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే అతి తక్కువ ప్రీమియంతో పశువులకు, పశు యజమానులకు భీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయితీపై పశువుల దాణా పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పెడన, మేజర్ న్యూస్:** పశు పోషకులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను పాడి రైతులకు కూటమి ప్రభుత్వం ఇస్తుందని దానివల్ల వాళ్లకు ఎంతో లబ్ధి చేకూరుతుందని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సబ్సిడీపై పాడి రైతులకు దాన బస్తాలను పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దాణాలో 25 శాతం మాంసకృత్తులు ఉంటాయని పశు పోషకులకు వివరించారు. వేసవిలో వీటి ద్వారా పాల దిగుబడి వెన్న శాతం తగ్గకుండా ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని ఆయన వెల్లడించారు. పశుపోషకులు 80 శాతం రాయితీతో పశువులకు ఆవులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ రాయితీ పోను మూడు సంవత్సరాల కాలానికి కేవలం పశు పోషకులు 30 వేల రూపాయలు విలువచేసే పశువుకు 1920 రూపాయలు గాను సబ్సిడీ పోను 288 రూపాయలు మాత్రమే చెల్లించాలని వివరించారు. ఇన్సూరెన్స్ చేయించుకోవడం ద్వారా పశువులు ఆవులకు ఎంతో రక్షణ ఉంటుందని ఆయన అన్నారు.వేసవిలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశు పోషకులకు వివరించారు. విపత్తుల వల్ల అకాల వర్షం పిడుగులు పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చెట్ల కింద వారి పశువులను గొర్రెలు మేకలను నిలపరాదన్నారు. పశువులను మేపునకు తీసుకున్న తదుపరి లవణ మిశ్రమాలను అధికంగా పెట్టాలన్నారు. ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ చేయూత నిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద రాయితీపై మినీ గోకులాలు కేటాయించినట్టు ఆయన తెలిపారు. రాయితీపై పశుగ్రాస విత్తనాలు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా డైరెక్టర్ అర్జ నగేష్,పెడన మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్,శౌంతి రాము, పశు వైద్య సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేసే

## ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంపికలు



**విజయవాడ, మే 13, మేజర్ న్యూస్ :** ఇరు భోజనాల మధ్య సమయంలో కలిగే ఆకలి, బరువు పట్ల అమిత జాగ్రత్త పడేవారికి అడ్డంకిగా నిలుస్తుంది. కానీ స్నాక్స్ సరిగా తింటే అది సమస్య కాదు. అది బరువు తగ్గడానికి అవసరమైన మద్దతు కూడా ఇస్తుందని పోషకాహార నిపుణులు డాక్టర్ రోహిణి పాటిల్ వెల్లడించారు. బాదం, పండ్లు, కూరగాయలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను నియంత్రిత భాగాలలో తీసుకోవడం ద్వారా, ఆహారాన్ని ఆస్వాదిస్తూనే ఆరోగ్య లక్ష్యాలతో ట్రాక్‌లో ఉండటం సాధ్యమవుతుందని వివరించారు. గుప్పెడు బాదం, మూంగ్ దాల్ చిల్లా, మొలకలు భేల్, దోసకాయ సలాడ్‌తో పనీర్ క్యూబ్స్, వేయించిన శనగలు ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంపికలుగా ఉన్నాయి.

## రేపు ఓంకార క్షేత్రం శ్రీ షిర్డిసాయిబాబా మందిర 14వ వార్షికోత్సవ వేడుకలు

**విజయవాడ, మే 13, మేజర్ న్యూస్ :** మధురానగర్, మెయిన్రోడ్, ఫ్లై ఓవర్ దిగువన గల ఓంకార క్షేత్రం శ్రీ షిరిడిసాయిబాబా మందిరం నిర్మించి 14 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈనెల 15వ తేదీ గురువారం మందిర వార్షికోత్సవం ఘనంగా జరపడానికి కమిటీ నిర్ణయం తీసుకుందని మందిర గౌరవ అధ్యక్షులు, మధురానగర్ మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రముఖుల చేతుల మీదుగా బాబా మందిరంలో శ్రీ ఓంకారేశ్వరస్వామి శివలింగం, శ్రీ లలితాదేవి సమేత శ్రీ ఓంకారేశ్వరస్వామి విగ్రహావిష్కరణ జరుగుతుందని, దాతల ఆర్థిక సహకారంతో బాబాకి దర్బార్ నిర్మాణ పనులు, అన్న ప్రసాద వితరణ జరుగుతుందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా 14వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటల నుండి మధురానగర్ పురవీధులలో శ్రీ షిర్డిసాయినాథుని విగ్రహంతో మహిళల కోలాటంతో ఊరేగింపు (భిక్షాటన) జరుగుతుందని ఆమె తెలిపారు.

## శ్రమ శక్తి టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యునిగా ఆదినారాయణ నియామకం



**పమిడిముక్కల మే 13 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కంభపు ఆదినారాయణను శ్రమ శక్తి టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీకి కొత్త సభ్యునిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు దాయనేని ధర్మారావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లా డుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన కృష్ణాజిల్లా శ్రమ శక్తి టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముత్తి వెంకటేశ్వరరావు, ఉయ్యూరు అధ్యక్షులు ఎం.జగన్నాథం లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి మార్గదర్శకత్వంలో పని చేస్తానన్నారు. ఈ అసోసియేషన్ ద్వారా మెకానిక్ ల జీవనస్థితిని మెరుగుపరచడం, వారికి అండగా ఉండటం, సమాజానికి సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యమని ఆదినారాయణ తెలిపారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రైతులకు అందించే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని మంగళవారం చల్లపల్లి మండలంలో ప్రారంభించారు. మంగళాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు జనుము, జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏవో జి.సాయిసింధులు రైతులకు విత్తనాలను అందచేశారు. తొలివిడతగా 89 క్వింటాళ్ల జీలుగ, 55 క్వింటాళ్ల జనుము విత్తనాలు రాగా, గ్రామాల్లో రైతులకు 50శాతం సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు ఏవో తెలిపారు. పిల్లిపెసర విత్తనాలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏవో పి.దుర్గామల్లేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు,యుద్ధ సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు



కంచికచర్ల మే 13 మేజర్ న్యూస్ : మంగళవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయం మధ్యన అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగితే,యుద్ధం సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు ప్రదర్శన ద్వారా వివరించారు. కంచికచర్ల అగ్నిమాపక శాఖ అధికారి శివారెడ్డి, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బోనగిరి రాజు ఆధ్వర్యంలో ప్రదర్శనను నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ లీక్ అయి నిప్పు వస్తే ఎలా ఆర్పాలి, ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎలా రక్షించాలి, గాయపడిన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు ఎలా తరలించాలి అనే విషయాలు ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే ఎలా చర్యలు తీసుకోవాల్సిన విషయాన్ని ఆ శాఖ అధికారి శివారెడ్డి ప్రదర్శనలు ద్వారా ప్రజలకు వివరించారు.శాంతి భద్రతలకు భంగం వాటిలితే తీసుకోవాల్సిన చర్యలు దానికి ప్రజల నుంచి సహకారం గురించి సబ్ ఇన్స్పెక్టర్ బో నగిరి రాజు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరిగిన లేదా ఎటువంటి సంఘటనలు జరిగిన ధైర్యంగా ఎదుర్కోవాలని ఇంచార్జ్ తహసిల్దార్ వేమూరిమానస వివరించారు. కంచికచర్ల మండలం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రజలు ఈ ప్రదర్శనను ఆసక్తితో తిలకించారు. ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలు వివరించటం చాలా సంతోషకరమైన విషయం అని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారలకు ఘనంగా తెప్పోత్సవము





జగ్గయ్యపేట /వేదాద్రి,మేజర్ న్యూస్ : వేదాద్రి గ్రామములో పవిత్ర కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానములో జరుగుచున్న స్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర బ్రహ్మోత్సవములలో భాగంగా దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు,శ్రీ బాలత్రిపుర సుందరి అమ్మవారి ట్రస్టు, కె.సి.పి తరుపున మల్లె పూలు, విద్యు త్కాంతులతో అలంకరించబడిన పడవలో వైశాఖ శుద్ధ పౌర్ణమి సోమవారం '6' వ రోజు అనగా ది.12-05-2025 రాత్రి గం.7.00 లకు పావన కృష్ణానది పై శ్రీ స్వామి వారి తెప్పోత్సవం జరుపబడింది. అదేవిధముగా '7' వ రోజు వైశాఖ శుద్ధ పాడ్యమి మంగళవారం అనగా ది.13-05-2025 ఉదయం గం.11.00 లకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు సమక్షములో చూర్ణోత్సవము(చక్రతీర్థం)వసంతోత్సవ కార్యక్రమములు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమములో వంశపారం పర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు వారి తరుపున పాటిబండ్ల రామ్ ప్రసాద్ పా ల్గొన్నారు. మంగళవారం ది.13-05-2025 న రాత్రి గం.10 లకు పూర్ణా హుతి, ధ్వజావరోహణ జరుపబడును. రేపు అనగా ది.14-05-2025 '8' వ రోజున ద్వాదశ సేవలు, ద్వాదశ ఆరగింపులు, పవళింపు సేవా కార్యక్ర మాలతో శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలియజేయడమైనది.

## ప్రభుత్వ సహకారంతో ఉన్నత విద్యావంతులుగా ఎదగండి



పామర్రు మే 13 మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఇప్పటికే విద్యారంగంలో పలు పెను మార్పులు చేశారని, గ్రామీణ ప్రాంతాల కు చెందిన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తు న్నామన్నారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నియోజకవర్గ పరిధి లోని ప్రతి మండలంలోను ప్రభుత్వ పాఠశా లల్లో చదివి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల లో నిలిచిన విద్యార్థులను పామర్రు లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రశం సాపత్రాలను అందించడంతోపాటు శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయితోపాటు ఉన్నత విద్యలో కూడా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఉచితంగా విద్యను అందించడంతో పాటు అవసరమైన శిక్షణ కూడా అందించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోందన్నారు. వీటి ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ జీవిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠ శాలల్లో తమ పిల్లలను చదివించి వారి అభి వృద్ధికి తోడ్పాటు అందించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, చలసాని రమేష్ చౌదరి, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూ రుపల్లి గణేష్, పామర్రు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ నా యకులు జక్కా శ్రీనివాసరావు, ఘంటా సురేష్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్త లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం



పెదపారుపూడి మే 13 మేజర్ న్యూస్: వేసవి శిక్షణా తరగతులలో భాగంగా మంగళవారం పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు "నైతిక విలువలు – విద్యార్థి జీవితం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్య మీద మాత్రమే దృష్టి పెడితే సరిపోదని, నైతిక విలువలు గురించి అవగాహన పెంచుకుని, వాటిని నిత్యజీవితంలో అన్వయం చేసుకుంటే విద్యార్థి జీవితం ప్రకాశించడమే కాకుండా ఆ ప్రకాశంలో సమాజం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి ఎం.వి.ఎస్.లక్ష్మి, కాకరాల గాంధీ, పాలడుగు గణేష్, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి నాయిబ్రాహ్మణుల బోనాలు సమర్పణ

పెనుగంచిప్రోలు,మే 13,మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ కుల సంఘీయుల ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి మంగళవారం బోనాలు సమర్పిం చినారు. పెనుగంచిప్రోలు పట్టణంలో ఉన్నటువంటి నాయి బ్రాహ్మణ కుల సంఘీయులు అందరూ కలిసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి కుల సంఘీ యులు అందరూ కలిసిబోనాలు సమర్పించారు. కుల పెద్దలు అందరూ ఏకమై అన్ని నాయి బ్రాహ్మణుల కుటుంబాలు ఒకే తాటిపైకి తీసుకొచ్చి శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి వైభవంగా నాయిబ్రాహ్మణుల బోనాలు సమర్పిం చడం గొప్ప విశేషం. అందరూఅమ్మా శరణం శ్రీ తిరుపతమ్మ శరణం అం టూ అమ్మవారి శరణు ఘోషతో ఆలయ ప్రాంగణంలో ఉన్న అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక బ్రహ్మం, కొలిపాక రాము, కొలిపాక వీరాస్వామి, ఏలూరు శ్రీనివాసరావు, ఏలూరు కృష్ణ, మునుగోటి నాగార్జున తదితర కుల పెద్దలందరూ పాల్గొన్నారు.

## పల్లెనిద్ర అనంతరం గ్రామస్తులతో సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మే 13 మేజర్ న్యూస్: పామర్రు మండలం కురుమద్దాలి గ్రామం లో ప్రగతి పదంలో పామర్రు కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి పల్లె నిద్ర చేసిన స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం ఉదయం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజల నుండి వారి వ్యక్తి గత, సామాజిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పంచాయతీ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్ర మంలో పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలోని గ్రీన్ అంబాసిడర్లు చేస్తున్న తడి చెత్త, పొడి చెత్త సేకరణ కార్యక్రమం, అలాగే రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజ్ క్లీనింగ్ తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే కూడా స్వయంగా కొద్దిసేపు డ్రైనేజీ క్లీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పంచాయతీ కార్యదర్శి జీఎస్ఎస్ అంజనాదేవి, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావులతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిశోర వికాసంపై అవగాహన



పమిడిముక్కల మే 13 మేజర్ న్యూస్ : పమిడిముక్కల మండలం గుర్రాల లంక లోని అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం కిశోర వికాసం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, వారి రక్షణ, పోక్సో చట్టం తదితర విషయాల గురించి ఎమ్ ఎస్ కె ప్రవంతి వివరిం చారు. అలాగే బాలల హక్కులకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం సునీత ఏఎన్ఎం డి.వి.లక్ష్మి, అంగన్ వాడి కార్యకర్తలు ఎస్.విజయ నిర్మల, సిహెచ్.విజయకుమారి, ఎం.సుభాషిణి, ఎస్.రాధాకుమారి, పి.వి.రమణలతో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి ఈనెల 22వ తేదీ నాటికి 910 ఇళ్ళు పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలోనే చాలా వెనుకబడి ఉండటంతో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల గృహాలను పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, జిల్లా లక్ష్యం 10000 ఇళ్లు పూర్తిచేయాల్సి ఉందన్నారు. గత ఏప్రిల్ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ సమీక్షించినప్పుడు ఆర్. సి రూఫ్ క్యాస్టింగ్ స్థాయిలో 506 గృహాలు, ఆర్.ఎల్. (పై కప్పు) స్థాయిలో 2, 033 గృహాలు ఉన్నాయన్నారు. ఇప్పుడు పురోగతి పరిశీలిస్తే కేవలం 237 గృహాలు మాత్రమే పూర్తి చేయడం సరికాదన్నారు. ఇకనైనా ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి ఎక్కువ పెండింగ్లో ఉన్న లేఅవుట్లలో లబ్ధిదారులు, ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశాలు నిర్వహించి ఈనెల 22వ తేదీలోగా 910 గృహాలు పూర్తిచేసేలా వారిని ప్రోత్సహించాలన్నారు. అదనపు ఆర్థిక సహాయం ఎస్టీలకు 75,000, బి సి. ఎస్ సి లకు 50వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నప్పటికీ సరైన పురోగతి లేకపోవడం విచారకరమన్నారు. జిల్లాకు 13 కోట్ల రూపాయలు అదనపు ఆర్థిక సహాయం కింద నిధులు విడుదలైనప్పటికీ ఇప్పటివరకు కేవలం 72 లక్షల రూపాయలు మాత్రమే వినియోగించుకోవడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో చాలామంది ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షలు సరిగా నిర్వహించలేదని, 80 శాతం మంది ఇంజనీరింగ్ సహాయకులు ఏమి పనిచేయడం లేదని తెలుస్తుందని, అందువల్లనే సరైన పురోగతి సాధించ లేదన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి ఉన్నతాధికారులు 15 రోజులకు ఒకసారి జిల్లాల పురోగతిపై సమీక్షిస్తున్నారని జిల్లా మిగిలిన అంశాలలో పురోగతి సాధిస్తున్నప్పటికీ గృహ నిర్మాణంలో వెనకబడి పోవడంతో వారికి సమాధానం చెప్పడంలో చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు. ఇకపై క్షేత్రాధికారులు వారానికి మూడుసార్లు గృహ నిర్మాణంపై ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షలు నిర్వహించి మంచి పురోగతి సాధించాలన్నారు. అంతేకాకుండా తాను కూడా ఇకపై గృహ నిర్మాణంలో పురోగతి సాధించేంతవరకు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానన్నారు. ఇకనైనా మంచి పనితీరు కనపరచకపోతే అందుకు బాధ్యులైన వారిపై సస్పెన్షన్ వంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గృహ నిర్మాణం లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేసి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ అధికారి వెంకటరావు, ఐసిడిఎస్ పీడీ ఎంఎన్ వాణి, ఏపీఎంఐపీ పిడి విజయలక్ష్మి, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, బీసీ సంక్షేమ అధికారి రమేష్, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్ మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహరు, వెంకటేశ్వరరావు, పలువురు ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు ఏఈ లు పాల్గొన్నారు.

# బ్లాస్టర్ క్రికెట్ అకాడమీ జట్టుపై మచిలీపట్నం అండర్ - 12 అర్ సి బి జట్టు ఘన విజయం



### సెంచరీతో దుమ్ము రేపిన రితీష్

### వికెట్ల వేటలో 5 వికెట్లతో బ్లాస్టర్స్‌కి బ్లాస్ట్ చేసిన రోషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** క్రికెట్ ఫీవర్ మన దేశంలో ఏ స్థాయిలో ఉందంటే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మచిలీపట్నం లో కోచ్ సుధాకర్ తర్ఫీదులో ఇప్పటికే కొందరు అద్భుతమైన ఆటగాళ్లను మచిలీపట్నం నుండి తయారుచేస్తున్న కోచ్ సుధాకర్ అండర్ 12 కేటగిరీలో టీమ్‌ను తయారుచేసి గుంటూరు చెందిన ప్రముఖ అకాడమీ బ్లాస్టర్స్ క్రికెట్ క్లబ్ నుండి వచ్చిన టీంతో గుంటూరు స్టేడియంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో తలపడగా హోరా హోరీగా సాగిన మ్యాచ్‌లో అర్‌సిబి జట్టు ముందు తలవంచక తప్పలేదు. ఆద్యంతం నువ్వా నేనా అని సాగిన మ్యాచ్‌లో బ్లాస్టర్స్ క్రికెట్ క్లబ్ ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ దిగి 50 ఓవర్లలో 276 గౌరవ ప్రద స్కోర్ సాధించి చేజింగ్ కి అర్ సి బి జట్టును ఆహ్వానించింది. తక్కువ వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును రితేష్, నవాజ్ ఆచితూచి ఆడుతూ 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించారు. చివర్లో కొంత ఉత్కంఠ నెలకొల్పినా చివరికి అర్ సి బి జట్టును విజయం వరించింది. ఈ మ్యాచ్ తో ఆరూష్ జాషువా,నిహంత్, దివ్య,, అఖిల్, సరన్ డెబ్యూ చేశారు.

# బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిరోధించాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను నిరోధించటంతోపాటు 14 సం.లలోపు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపి చదివించేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చల్లపల్లి సచివాలయం 1 మహిళా సంరక్షణ కార్యదర్శి వేమూరి లావణ్య అన్నారు. కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా స్థానిక సచివాలయం పరిధిలోని పార్వతమ్మతోటలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బాలల హక్కుల రక్షణ, ఫోక్సో చట్టం పరిధిలో వచ్చే వివిధ అంశాలు, పరిణామాలపై అవగాహన కల్పించారు. బాల కార్మికుల నిషేధ చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు పిల్లలను శారీరక శ్రమ కలిగే పనులు చేయించటం నిషేధమనీ, అలా ఎవరైనా చేస్తే శిక్షార్హులవుతారని సూచించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయటం కూడా నేరంగా పరిగణించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, అంగన్వాడీ టీచర్లు గంగాభవాని, ఈశ్వరి, శివసాయికుమారిలు పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలకు హక్కులపై అవగాహన



**పెదపారుపూడి మే 13 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దూళ్ళవానిగూడెం అంగన్ వాడి కేంద్రం లో మంగళవారం కిషోర్ బాలికల హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల బాలికల హక్కుల గూర్చి వారికి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం, మహిళా పోలీస్ అంగన్ వాడికార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పరాసుపేటలో వేంచేసియున్న శ్రీ సువర్చల సమేత ఆంజనేయ స్వామి దేవస్థానంలో రెండవ మంగళవారం సందర్భంగా ప్రత్యేక అలంకారాలు పూజలు అభిషేకాలు స్వామివారికి వడమాల, అప్పల మాల, తమలపాకులు దండ, తులసి మాల అలంకరించి పూజలు నిర్వహించారు. భజన సమాజ బృందంచే 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం జరిగింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి తిక్కిశెట్టి మోహన్ రావు పర్యవేక్షణలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## కిశోరివికాసం వేసవి శిక్షణలో చట్టాలపై అవగాహన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** బాలల హక్కుల రక్షణ – ఫోక్సోచట్టం అవగాహన సెషన్– 4లో భాగంగా పురిటిపాడు అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు సంబందించి 4 చట్టాలను వివరించారు. ఫోక్సో చట్టంలోని బాలల లైంగిక వేదింపులు నిర్మూలించడానికి ఫోక్స్ చట్టం అమలులోకివచ్చినది దీని ఉద్దేశం 18 సం.ల పిల్లలపై జరిగే లైంగిక దాడులు జరిగిన ఎడల 20 సం?లు జైలు శిక్ష, లక్షరూపాయలు జరిమానా విధిస్తారు ఈ కార్యక్రమానికి మహిళా సంరక్షకురాలు షేక్ షకీలా, అంగన్వాడీ కార్యకర్తలు అనుపమ, రంగవాణి ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో ముచ్చటించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మే 13 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు కూలీలతో కలిసి ఆయన కూడా తవ్వకం పనులు చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకం కూలీలతో కొద్దిసేపు అయన ముచ్చటించారు. వారు చేస్తున్న పని, అందుతున్న వేతనం, పని ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్న వసతులు, సౌకర్యాల గురించి ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలకు ఆయన అల్పాహారాన్ని ఏర్పాటు చేసి స్వయంగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వక్కలగడ్డ జంట క్రిమినల్ కేసులు కొట్టివేత

### కృష్ణాజిల్లా ఆరవ అదనపు జిల్లా జడ్జి తీర్పు....

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు సంవత్సరాల క్రితం వక్కలగడ్డ గ్రామంలో జరిగిన పరస్పర క్రిమినకేసులలో ఇరువురు ముద్దాయిలపై నేరం రుజువు కాకపోవటంతో రెండు కేసులు కొట్టివేస్తూ కృష్ణాజిల్లా ఆరవ అదనపు జిల్లా జడ్జి పి. పాండురంగారెడ్డి మచిలీపట్నంలో మంగళవారం తీర్పులు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గూడూరు కు చెందిన జి పవన్ కుమార్(35) మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెం చెందిన ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్న మాగంటి నాగలక్ష్మి(28) అనే యువతీతో ఐదు సంవత్సరాల క్రితం మచిలీపట్నం లో ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులను పలకరించడానికి వచ్చి ఇరువురి మధ్య సినీ పక్కిలో ప్రేమ ప్రారంభమైంది. కొంతకాలం కలిసి తిరిగారు. 2020 మే 24వ తేదీన పవన్ కుమార్ నాగలక్ష్మి కలిసి చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామంలో ఒక గదిలో ఉండి ఇరువురి మధ్య వచ్చిన పరస్పర గొడవలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మాగంటి నాగలక్ష్మి పై హత్యాయత్నం కేసు, పవన్ కుమార్ పై ప్రేమ పేరుతో వంచించాడని క్రిమినల్ కేసును అప్పటి చల్లపల్లి ఎస్సై పి.నాగరాజు రెండు కేసులను నమోదు చేశారు. కేసు విచారణలో ఇరువురు ప్రేమికులతో పాటు ఇతర సాక్షులను విచారించి నిందితులపై తగిన సాక్షాదారాలు లేకపోవడంతో ఇరువురిపై కేసులు కొట్టివేస్తూ న్యాయమూర్తి పి. పాండురంగారెడ్డి తీర్పులు చెప్పారు. నిందితుల తరఫున లంకిశెట్టి బాలాజీ, పేర్ని సురేష్, జొన్నల వెంకట నాగరాజు న్యాయవాదులుగా వ్యవహరించారు.

## గుడ్లవల్లేరు 1, 2 వార్డుల్లో చెత్త బుట్టల పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహా రావు ఆధ్వర్యంలో తడి, పొడి చెత్తల సేకరణకు గాను 1, 2 వ వార్డుల్లో ఇంటింటికీ చెత్త బుట్టలను పంపిణీచేసారు. పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఇంటిప న్ను రశీదుల ఆధారంగా ప్రతి ఇంటికీ రెండు చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తలను వేర్వేరుగా రెండు చెత్త బుట్టల్లో వుంచి రోజువారీగా చెత్తను సేకరణ చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచిస్తూ, తడి, పొడిచెత్తల గురించిన అవగాహన చేస్తు న్నారు. చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది దుర్గారావు, శ్రీనివాసరావు, నాగరాజులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీచక్రస్నాన మహోత్సవం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గాలిగోపురం ఆల యంలో జరుజరుగుతున్న భూ నీలా, రాజ్యలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగం గా శ్రీ చక్రస్నానం కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. బ్రహ్మో త్సవాలలో భాగంగా మంగళవారం కళ్యాణ కర్తలు పోతరాజు పవన్ కుమార్ సుమిత్ర దంపతులు ఆధ్వర్యంలో నిత్యహోమం, బలిహరణం, చూర్ణోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు వసంతోత్సవంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. శ్రీమాన్ దివి పార్ధ వెంకట రామ శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ చక్రస్థానంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. అర్చక స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేయగా ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఆలయ కార్యనిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## అంకాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని వేకనూరులో గ్రామంలో కొలువైయున్న మాదివాడ వారి శ్రీ అంకాలమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి వారి జాతర మహోత్సవంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కు టుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. సతీమణి మండలి విజయలక్ష్మి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ – సాయి సుప్రియ దంపతులు, కుమార్తె – అల్లుడు శీలం కృష్ణ ప్రభ – అశ్విన్ కుమా ర్ దంపతుల విచ్చేసి ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. కమిటీ పెద్దలు, అర్చకులు వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి ఆశీస్సులు అందచేశారు.

# మున్సిపల్ కమిషనర్‌పై సిడిఎంఎకు ఫిర్యాదు



**పెడన, మేజర్ న్యూస్:** మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పట్టణంలో 18 సెంట్లు అనధికారకంగా ఆక్రమించి విక్రయించాడనే దానిపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎజెండా లో అంశాన్ని చేర్చమని పాలకవర్గం కమిషనర్ పై ఎన్నిసార్లు ఒత్తిడి తీసుకొచ్చిన స్పందించడం లేదని ఆ స్థలానికి సంబంధించిన పంచాయతీ మున్సిపల్ ఉన్నతాధికారి (డిఎంఏ) కు ఫిర్యాదు చేయడం జరిగిందని మున్సిపల్ వైసిపి వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు డి ఎం ఏ కు ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ పెడన మున్సిపాలిటీకి చెందిన ఆర్ఎస్ నెంబర్ 366–1–బి లో 18 సెంట్లు స్థలాన్ని విక్రయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు వేణుగోపాలరావు పై సివిల్ అండ్ క్రిమినల్ చర్య తీసుకోవడానికి వీలు లేకుండా మున్సిపాలిటీ స్థలాన్ని విక్రయించిన వారికి మద్దతు పలుకుతున్న కమిషనర్ గోపాలరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) సంపత్ కుమార్ ను అమరావతి లోని అయన చాంబర్ లో మంగళవారం కలసి వినతి పత్రాన్ని అందించామని తెలిపారు. అనంతరం 9వ వార్డు కౌన్సిలర్ చంద్రబాబు మాట్లాడుతూ లేఖ ద్వారా ఒక అంశము కౌన్సిల్‌లో అజెండాలో చేర్చి చర్చించి తీర్మానించి ప్రభుత్వానికి పంపించవలసిందిగా అప్పట్లో కూరనన్నారు. ఈ విషయము విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రిపోర్ట్ నెంబర్ 84 సి నెంబర్ 1241/బి అండ్ జి/ డి 1- 2025 ప్రకారం ఇది 06–అక్టోబర్ 2017 వ తేదీన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు పెడన మున్సిపాలిటీ వారికి తెలిపిన విధంగా పెడన మున్సిపాలిటీకి చెందిన ఆర్ఎస్ నెంబర్ 366–1బి లో యం- 18 సెంట్లు తామరచెరువు ప్రభుత్వ స్థలాన్ని వేణుగోపాల్ రావు ప్రైవేట్ వ్యక్తులకు ది 16జూన్ –2014 వ తేదీన విక్రయించి రిజిస్ట్రేషన్ చేయుట జరిగిందని చెబుతూ, మున్సిపాలిటీకి చెందిన యం- 18 సెంట్లు స్థలాన్ని అక్రమంగా అమ్ముకుని సొమ్ము చేసుకున్న వారిపై సివిల్ అండ్ క్రిమినల్ చర్యలు తీసుకునే నిమిత్తం కౌన్సిల్ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపవలసిందిగా కోరడమైనది కానీ కౌన్సిల్ సమావేశం లో ఈ విషయాన్ని ఒక అంశముగా చేర్చి కమిషనర్ కు అప్పట్లో పంపించామన్నారు. కమిషనర్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారికి లీగల్ ఒపీనియన్ నిమిత్తం పంపించి దానిపై వారిని వివరణ అడిగారు అని తెలిపారు.వారి వద్ద నుండి ఈ అంశము న్యాయ సమ్మతము గానే ఉందని రిపోర్టు ఇవ్వడం కూడా జరిగింది కానీ జనవరి ఫిబ్రవరి మార్చి నెలల్లో జరిగిన సమావేశాలకు కమిషనర్ నోట్ ఫైల్ ద్వారా ఆ అంశాన్ని తీసుకురాలేదని పేర్కొన్నారు. ఆ అంశంపై సభ్యులు కౌన్సిల్ సమావేశంలో పలుమార్లు అడిగినను సమాధానం దాటవేస్తూ కాలయాపన కమిషనర్ చేయటంపై ఎన్నిసార్లు ప్రశ్నించిన దాటవేశాడని వాపోయారు.ఈ విషయమై మార్చి కౌన్సిల్లో ఒక అంశముగా చేర్చుతానని కమిషనర్ సమాధానం తమకు ఇచ్చాడని తెలిపారు.కానీ మళ్ళా ఏప్రిల్ నెల లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాము ఇచ్చిన అంశాన్ని ఎజెండా కాపీలో తీసుకొని రాకపోగా జీవో నెంబర్ 624 తేదీ 24 అక్టోబర్ 2019 అధికారులపై ఎంక్వైరీ వేస్తూ ఇచ్చిన జీవో సాకుగా చూపిస్తూ తమకు తప్పుడు ఎండార్స్మెంట్ పోస్ట్ ద్వారా ఏప్రియల్ మూడో తేదీన మున్సిపల్ కమిషనర్ పంపించాడని పేర్కొన్నారు. పై విషయమును విచారించి మున్సిపాలిటీకి చెందిన ఆర్ఎస్ నెంబర్ 366–1 బి లో 18 సెంట్లు స్థలాన్ని విక్రయించిన వేణు పై చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపాలిటీ స్థలాన్ని విక్రయించిన వ్యక్తులకు మద్దతు పలుకుతున్న మున్సిపల్ కమిషనర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సిడిఎంఎ ని కోరమన్నారు. డీఎంఎ ను కలసిన వారిలో 8వ వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాద్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా 9వ వార్డు కౌన్సిలర్ గరికిముక్కి సుభాష్ చంద్రబాబు 18 వార్డ్ ఇంచార్జ్ కోమట్ల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## వేకనూరు లో ప్రారంభమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక కార్యక్రమాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో వేకనూరు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖఆధ్వర్యంలో ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ మంగళవారం ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగే కార్యక్రమాలలో భాగంగా ఉదయం 10 గంటలకు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలపై సింహాద్రి పద్మ అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక భక్త బృందంచే భజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధర్మచార్యులు మాట్లాడుతూ 14వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు మహాభారత ఉపన్యాసం చెబుతారు అనంతరం భజన కార్యక్ర మం జరుగును 15వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు భగవద్గీత ఉపన్యాసం భజన కార్యక్రమాలు జరుగుతాయి అని 16వ తారీకు శు క్రవారంఉదయం 9గం సుహాసినిలచే సామూహిక కుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని17 తేదీ శనివారం మహాభారతం ఉపన్యాసం సింహాద్రి పద్మ చెబుతారన్నారు 16వ శుక్రవారం జరిగే కుంకుమ పూజ కార్యక్రమానికి కావలసిన పూజా సామాగ్రి లక్ష్మీ దేవి రూపు పసుపు కుంకుమ కంకణములు తిరుమల తిరుపతి దేవస్థానం వారే అందజేస్తారు కుంకుమ పూజా కార్యక్ర మం దేవస్థానం అర్చక పండితులు దీవి కృష్ణమాచార్యులు నిర్వహిస్తారన్నారు బిజెపి నాయకులు గూండా బత్తిన నగరాయులు మాట్లాడుతూ తిరుమల తిరు పతి దేవస్థానం వారు మన గ్రామం వద్దకే వచ్చి మన స్థానిక దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజలు నిర్వహించడం మన గ్రామం చేసిన అదృష్టం ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందగలరు ప్రతిరోజు వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరిస్తారని, నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మోపిదేవిమండల ధర్మా చార్యులు గరికిపాటివీరాంజనేయులు విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమరసత సహప్రముఖ్ లింగం బసవ శంకర్రావు ఆలయ అర్చక పండితులు దీవి కృష్ణమాచార్యులు తోపాటుపలువురు భక్తులు పాల్గొన్నారు.

# గన్నవరంలో క్రీడావసతుల కల్పన కృషి



**గన్నవరం, మే 13, మేజర్ న్యూస్ :** క్రీడాకారులకు, యువత కోసం గన్నవరం నియోజకవర్గంలో అన్ని రకాల క్రీడావసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. గన్నవరం రైల్వే స్టేషన్ రోడ్ లోని ప్రభుత్వభూమిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్రికెట్ బాక్స్, స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్ కోర్టుల నిర్మాణ పనులకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడా వసతులు కల్పిస్తే వారిలో దాగున్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా క్రీడాకారులు తయారవుతారని పేర్కొన్నారు. యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు గన్నవరం నియోజక వర్గంలోని ప్రధాన గ్రామాల్లో క్రికెట్ బాక్స్ ఏర్పాటు చేయడంతో పాటు షటిల్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు చెప్పారు. ముందుగా గన్నవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇక్కడ వీటిని ఏర్పాటు చేస్తున్నామని 40 రోజుల్లో నిర్మాణం పూర్తి చేసుకొని యువతకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇక్కడ డిమాండ్ ను బట్టి జాతీయ రహదారిపై మరొకటి ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. రామవరప్పాడు, బాపులపాడు గ్రామాల్లోనూ ఇదేవిధంగా కోర్టులు ఏర్పాటు చేసేందుకు ప్రయ త్నిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గూడపాటి తులసి మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, కొమ్మరాజు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఒక స్వచ్ఛంద సేవాసంస్థ



## యువనాయకులు గద్దె క్రాంతి కుమార్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ పార్టీగానే కాకుండా ఒక స్వచ్ఛంధ సేవా సంస్థలా పనిచేస్తుందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 16వ డివిజన్ భూపేష్ గుప్తా నగర్లో గద్దె క్రాంతికుమార్ పర్యటించారు. భూపేష్ గుప్తా నగర్ కు చెందిన చక్కా శివాజీ ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను గద్దె క్రాంతి కుమార్ పరామర్శించి, శివాజీ భార్య చక్కా మణికి రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా ఒక స్వచ్ఛంధ సేవాసంస్థలా పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్, బసవ తారకం క్యాన్సర్ హాస్పటల్, ఎన్టీఆర్ ట్రస్టు పేరుతో పేదలకు అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గత 30 సంవత్సరాల నుంచి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. దానిలో భాగంగా చక్కా శివాజీ గుండెపోటుతో మరణించగా ఆకుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో తమ సొంత నిధులు రూ.12 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు రత్నం రమేష్, కొడాలి సోమేశ్వర రావు, జనసేన అధ్యక్షులు చందు శివరామకృష్ణ, ఉప్పుశెట్టి లీలా వెంకట రావు, చక్కా రామయ్య తదితరులు ఉన్నారు.

# డ్రైన్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండరాదు







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు తాగునీటి సరఫరా చేసే విషయంలో అశ్రద్ధ వహించరాదని, ప్రత్యేకంగా డ్రైన్లలో తాగునీటి పైప్లైన్లు ఉండరాదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 30 డివిజన్ దేవీ నగర్, జివిఆర్ నగర్ పరిసర ప్రాంతాలని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైన్లో తాగునీటి పైప్లైన్లు ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పైప్లైన్లు విడిగా పెట్టి తాగునీటి సరఫరాలో డ్రైన్లో కలవకుండా చూసుకునేటట్టు అధికారుల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు తాగునీటి శుద్ధత పరీక్షలు చేయడమే కాకుండా వారి వారి వార్డులలో పర్యటించి డ్రైన్లలో ఎటువంటి తాగునీటి పైప్లైన్ కలవకుండా చూసుకోవాలని, వారు అధికారులకు ప్రతిరోజు నివేదికను సమర్పించాలని అధికారులు ఎప్పటికప్పుడు నివేదికను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆ వార్డ్లో ఉన్న సమస్యలన్నీ క్షేత్రస్థాయిలో తెలిసేందుకు అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ద్విచక్రవారంపై వార్డు మొత్తం పర్యటించి, ఆ వార్డులో గల పారిశుధ్య నిర్వహణ, కన్స్ట్రక్షన్ అంటే డెమొలిషన్ వ్యర్థాల సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారులతో ఆదేశించారు. జివిఆర్ నగర్లో నిర్మాణం జరుగుతున్న ఎలివేటెడ్ సర్వీస్ లెవెల్ రిజర్వాయర్, డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా



**కోడూరు మేజర్ న్యూస్:** వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా చేశారు. మంగళవారం కోడూరు మండలం హంసలదీవి, పాలకాయతిప్ప గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి స్కీమ్‌లపై సమీక్ష




**విజయవాడ, మేజర్ న్యూస్ :** సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి స్కీమ్‌లపై సమీక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. పద్మావతి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్యం వహిస్తే సహించేదిలేదు అన్నారు. పిల్లలు దత్తత లీగల్‌గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు, ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవోను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐసిపి, ఎస్ఐఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. రిస్క్యూ చేసిన బాలలకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆర్డలు తప్పనిసరిగా ఉండాలిని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేశ్వర రావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ సువార్త, రవి భార్గవ్,డీపీఓ జ్యోతి, సీడీపీఓ లు మంగమ్మ, జోష్న, పుష్పలత, సత్యవతి, కృష్ణ కుమారి, లక్ష్మి భార్గవి, డీసీపీయు, ఓ ఎస్ సి, రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్, శిశు గృహ, బాల సదన్, బాలల సంరక్షణ కేంద్రాల సిబ్బంది తదితరుల హాజరయ్యారు.

## ఖేలో ఇండియా 2025 యూత్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తృతీయ స్థానం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఖేలో ఇండియా 2025 యూత్ గేమ్స్ అండర్-18 కేటగిరీలో ఆల్ ఇండియా ఛాంపియన్‌షిప్‌లో 64 పాయింట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తృతీయ స్థానంలో నిలిచింది. ఈ విజయాన్ని సాధించడం లో కీలకపాత్ర పోషించిన అండర్-18 స్విమ్మర్లు తీర్థ సామదేవ్, దేవ గణేష్, యజ్ఞ సాయి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ధ్యానచంద్రును కలిశారు. కమిషనర్ స్విమ్మర్లను అభినందిస్తూ, వారు రాష్ట్రానికి గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్విమ్మింగ్‌లో సాధించిన ఘనత రాష్ట్రం గర్వించదగ్గ విషయం అని, వారి ప్రతిభకు విజయవాడ నగరపాలక సంస్థ తరఫున మద్దతు ఉండే విధంగా అన్ని విధాలా సహకరిస్తారని, భవిష్యత్తులో వారు మరింత ప్రగతి సాధించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డాక్టర్ లత, ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ ఐ. రమేష్, కృష్ణా జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ వి. వినోద్, సహాయక కోచ్ నితీష్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

## నృత్య కళాకారిణి ప్రణీతా రెడ్డికి ఎంపీ కేశినేని అభినందన



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో కళా వైభవం పేరిట 4వేల 300 మంది నృత్య కళాకారిణులతో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించుకున్న నృత్యకళాకారిణి ప్రణీతారెడ్డి (14) ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ ఆధ్వర్యంలో ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ మర్యాదపూర్వకం కలిశారు. ప్రణీతారెడ్డి తను గిన్నిస్ బుక్ వరల్డ్ నుంచి అందుకున్న మెడల్, ప్రశంసాపత్రాన్ని ఎంపి కేశినేని శివనాథ్ కి చూపించింది. ప్రణీతారెడ్డి అభిరుచి గమనించి కూచిపూడి నేర్పించిన ప్రణీత రెడ్డి తల్లి దండ్రులు దాసరి శివాజీ రెడ్డి, నాగమణిలను ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంత చిన్న వయస్సులోనే 1000 పైగా ప్రదర్శనలు ఇవ్వటం ప్రణీత రెడ్డికి నృత్యంపై వున్న ఆసక్తి తెలియపరుస్తుందన్నారు.

## శ్యామ్ ఆక్వాలో పామాయిల్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**పామర్రు మే 13 మేజర్ న్యూస్ :** ఉద్యానవనం (హార్టికల్చర్) అభివృద్ధిలో భాగంగా పామర్రు మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో గల శ్యామ్ ఆక్వా కంపెనీ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పామాయిల్ మొక్కలు నాటారు. శ్యామ్ ఆక్వా చైర్మన్ వెలగపూడి సాంబశివరావు, డైరెక్టర్ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉద్యా నవన శాఖ అధికారులు, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పలువురు గ్రామస్తులు, ఆక్వా కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999